# ద్వితీయోపదేశ కాండము 6వ అధ్యాయము

## దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.

1 నీవును నీ కుమారుడును నీ కుమారుని కుమారుడును 2 నీ దేవుడైన యెహోవాకు భయపడి, నేను నీ కాజ్ఞాపిచు ఆయన
కట్టడలన్నియు ఆజ్ఞలన్నియు నీ జీవిత దినములన్నిటను గైకొనుచు నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు మీరు స్వాధీనపరచుకొనుటకు
ఏరు దాటి వెళ్లుచున్న దేశమందు మీరు జరుపుకొనుటకు మీకు బోధింపవలెనని మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన ధర్మమంతయు
అనగా కట్టడలు విధులు ఇవే. 3 కాబట్టి ఇశ్రాయేలూ, నీ పితరుల దేవుడైన యెహోవా నీతో చెప్పిన ప్రకారము పాలుతేనెలు ప్రవహించు
దేశములో మేలు కలిగి బహుగా అభివృద్ధి నొందునట్లు నీవు వాటిని విని అనుసరించి నడుచుకొనవలెను. 4 ఇశ్రాయేలూ వినుము.
మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. 5 నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన
యెహోవాను ప్రేమింపవలెను. 6 నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. 7 నీవు నీ కుమారులకు
వాటిని అభ్యసింపచేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి
మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. 8 అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. 9 నీ యింటి
ద్వారబంధములమీదను నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను. 10 నీ దేవుడైన యెహోవా నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు
యాకోబులతో చేసిన ప్రమాణమునుబట్టి నిన్ను ఆ దేశములో ప్రవేశపెట్టి, నీవు కట్టని గొప్పవగు మంచి పురములను 11 నీవు
నింపని మంచి ద్రవ్యములచేత నింపబడిన ఇండ్లను, నీవు త్రవ్వకపోయినను త్రవ్వబడిన బావులను, నీవు నాటని ద్రాక్షతోటలను ఒలీవల
తోటలను నీ కిచ్చిన తరువాత నీవు తిని తృప్తిపొందినప్పుడు 12 దాసుల గృహమైన ఐగుప్తుదేశములో నుండి నిన్ను రప్పించిన
యెహోవాను మరువకుండ నీవు జాగ్రత్తపడుము. 13 నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయనను సేవించి ఆయన పేరట ప్రమాణము
చేయవలెను. 14 మీరు ఇతర దేవతలను, అనగా మీ చుట్టునున్న జనముల దేవతలను సేవింపకూడదు. 15 నీ మధ్యను నీ దేవుడైన
యెహోవా రోషముగల దేవుడు గనుక నీ దేవుడైన యెహోవా కోపాగ్ని ఒకవేళ నీ మీద రగులుకొని దేశములో నుండకుండ నిన్ను
నశింపచేయును. 16 మీరు మస్సాలో మీ దేవుడైన యెహోవాను శోధించినట్లు ఆయనను శోధింపకూడదు.

**Deuteronomy 6 :** ***An exhortation to obedience.*** 6:1 Now these *are* the commandments, the statutes, and the judgments, which the LORD your God commanded to teach you, that ye might do *them* in the land whither ye go to possess it: 6:2 That thou mightest fear the LORD thy God, to keep all his statutes and his commandments, which I command thee, thou, and thy son, and thy son's son, all the days of thy life; and that thy days may be prolonged. 6:3 Hear therefore, O Israel, and observe to do *it;* that it may be well with thee, and that ye may increase mightily, as the LORD God of thy fathers hath promised thee, in the land that floweth with milk and honey. 6:4 Hear, O Israel: The LORD our God *is* one LORD: 6:5 And thou shalt love the LORD thy God with all thine heart, and with all thy soul, and with all thy might. 6:6 And these words, which I command thee this day, shall be in thine heart: 6:7 And thou shalt teach them diligently unto thy children, and shalt talk of them when thou sittest in thine house, and when thou walkest by the way, and when thou liest down, and when thou risest up. 6:8 And thou shalt bind them for a sign upon thine hand, and they shall be as frontlets between thine eyes. 6:9 And thou shalt write them upon the posts of thy house, and on thy gates. 6:10 And it shall be, when the LORD thy God shall have brought thee into the land which he sware unto thy fathers, to Abraham, to Isaac, and to Jacob, to give thee great and goodly cities, which thou buildedst not, 6:11 And houses full of all good *things,* which thou filledst not, and wells digged, which thou diggedst not, vineyards and olive trees, which thou plantedst not; when thou shalt have eaten and be full; 6:12 *Then* beware lest thou forget the LORD, which brought thee forth out of the land of Egypt, from the house of bondage. 6:13 Thou shalt fear the LORD thy God, and serve him, and shalt swear by his name. 6:14 Ye shall not go after other gods, of the gods of the people which *are* round about you; 6:15 (For the LORD thy God *is* a jealous God among you) lest the anger of the LORD thy God be kindled against thee, and destroy thee from off the face of the earth. 6:16 Ye shall not tempt the LORD your God, as ye tempted *him* in Massah.

## శాసనములను కట్టడలను జాగ్రత్తగా ఆచరింపవలెను

17 మీ దేవుడైనయెహోవా ఆజ్ఞలను, అనగా ఆయన నీకు నియమించిన శాసనములను కట్టడలను జాగ్రత్తగా ఆచరింపవలెను.
18 నీకు మేలు కలుగునట్లును, నీ యెదుట నుండి నీ సమస్త శత్రువులను వెళ్లగొట్టెదనని 19 యెహోవా చెప్పిన ప్రకారము నీ
పితరులతో ప్రమాణముచేసిన ఆ మంచి దేశములో నీవు ప్రవేశించి దాని స్వాధీనపరచుకొనునట్లును, నీవు యెహోవా దృష్టికి యథార్థమై
నదియు ఉత్తమమైనదియు చేయవలెను. 20 ఇకమీదట నీ కుమారుడు – మన దేవుడైన యెహోవా మీ కాజ్ఞాపించిన శాసనములు
కట్టడలు విధులు ఏవని నిన్ను అడుగునప్పుడు 21 నీవు నీ కుమారునితో ఇట్లనుము– మనము ఐగుప్తులో ఫరోకుదాసులమైయుండగా
యెహోవా బాహుబలముచేత ఐగుప్తులో నుండి మనలను రప్పించెను. 22 మరియు యెహోవా ఐగుప్తు మీదను ఫరో మీదను అతని

యింటివారందరి మీదను బాధకరములైన గొప్ప సూచక క్రియలను అద్భుతములను మన కన్నుల యెదుట కనుపరచి,23 తాను మన పితరులతో ప్రమాణము చేసిన దేశమును మనకిచ్చి మనలను దానిలో ప్రవేశపెట్టుటకు అక్కడ నుండి మనలను రప్పించెను. 24 మనకు నిత్యము మేలు కలుగుటకై యెహోవా నేటివలె మనలను బ్రదికించునట్లు మన దేవుడైన యెహోవాకు భయపడి యీ కట్టడలనన్నిటిని గైకొనవలెనని మన కాజ్ఞాపించెను. 25 మన దేవుడైన యెహోవా మన కాజ్ఞాపించినట్లు ఆయన సన్నిధిని ఈ సమస్తమైన ఆజ్ఞలను అనుసరించి మనము నడుచుకొనునప్పుడు మనకు నీతి కలుగును.

***General precepts, Instructions to be given to their children.*** 6:17 Ye shall diligently keep the commandments of the LORD your God, and his testimonies, and his statutes, which he hath commanded thee. 6:18 And thou shalt do *that which is* right and good in the sight of the LORD: that it may be well with thee, and that thou mayest go in and possess the good land which the LORD sware unto thy fathers, 6:19 To cast out all thine enemies from before thee, as the LORD hath spoken. 6:20 *And* when thy son asketh thee in time to come, saying, What *mean* the testimonies, and the statutes, and the judgments, which the LORD our God hath commanded you? 6:21 Then thou shalt say unto thy son, We were Pharaoh's bondmen in Egypt; and the LORD brought us out of Egypt with a mighty hand: 6:22 And the LORD shewed signs and wonders, great and sore, upon Egypt, upon Pharaoh, and upon all his household, before our eyes: 6:23 And he brought us out from thence, that he might bring us in, to give us the land which he sware unto our fathers. 6:24 And the LORD commanded us to do all these statutes, to fear the LORD our God, for our good always, that he might preserve us alive, as *it is* at this day. 6:25 And it shall be our righteousness, if we observe to do all these commandments before the LORD our God, as he hath commanded us.